



మ్యాట్నీ వదిలారు.

థియేటర్లోనించి జిగ్గు మొహాలతో బయటికి వచ్చారు ముగ్గురు మిత్రులు. ప్యాంటుజేబుల్లోనించి కర్చీఫ్‌లను బయటకు తీసి మొహాలను తుడుచుకున్నారు. వెనుకనించి వస్తున్న మనుషులు వాళ్ళని నెట్టుకుంటూ పోతున్నారు

అప్పటికి ఆ సినిమా రిలీజయి వారం రోజులే అయింది. కలెక్షన్ ఫుల్‌గా వుంది. రిజర్వ్‌చేసుకుంటే తప్ప సినిమాకు వెళ్ళడం కుదరడంలేదు. సినిమా రిలీజయినరోజే బ్రహ్మాండంగా వుందనే పేరు వచ్చింది. అందుకే ఆ సినిమాని కొట్టుకొని మరీ వెళ్ళి చూస్తున్నారు.

వాళ్ళు ముగ్గురూ ఓ పదునిమిషాల తర్వాత రోడ్డుమీదికి వచ్చారు

"బస్సుకోసం వెయిట్ చేద్దామా?" అన్నాడు రమాకాంత్.

"బస్సుకోసమా? ఈ టైములో బస్సు ఎక్కామంటే అప్పడంగా వచ్చిపోతామురా" నవ్వుతూ అన్నాడు శశిధర్.

"మరేంచేద్దాం?"

"మనవాళ్ళు ఇక్కడకు దగ్గరేగా, నడిచి వెడదాం పదండి" అన్నాడు రామకృష్ణ.

"నీ ఇష్టం" అని ముందుకు కదిలాడు రమాకాంత్

ముగ్గురూ రోడ్డుకు చివరగా నడుస్తున్నారు.

సినిమా జనంతో రోడ్డు క్రిక్కిరిసి పోయింది. ట్రాఫిక్ ఆగిపోతోంది

"ఈ కలెక్షన్ చూస్తుంటే పిక్చర్ వందరోజులు తప్పకుండా ఆడుతుందని పిస్తోంది" అన్నాడు రామకృష్ణ.

"వందరోజులు డెఫినెట్‌గా ఆడుతుందోయ్... నా ఐడియాలో ఇంకా ఎక్కువ రోజులు ఆడుతుందని.. ఈ ఇయర్‌లో ఇంతటిసినిమా రాలేదు" అన్నాడు రమాకాంత్.

"కొత్తవాడయినా భాస్కర్ బాగా చేశాడురా ఇంత బాగా చేస్తాడని నేను ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు" శశిధర్ అన్నాడు.

"పైగా పిక్చర్ కూడా నీట్‌గా వుంది. హీరో డామినేషన్ బాగా కనిపిస్తోంది. ఆ మూర్ఛ వచ్చినప్పుడు యాక్షన్ సుపర్బ్. నిజంగా మూర్ఛవాడిలా యాక్టు చేశాడు. ఈ సినిమాలో ఆ సీన్ 'హైలైట్'" మూర్ఛ సీనుకు మెచ్చుకుంటూ అన్నాడురమాకాంత్

"ఆ ఒక్క సీనుకై ఎంత డబ్బు ఇచ్చినా దండగలేదు. చాలా నాచురల్‌గా చేశాడు. బహుశ ఈ ఏడాది భాస్కర్ ఉత్తమ నటుడిగా రావచ్చు" ఆశా భావాన్ని వ్యక్తం చేశాడు శశిధర్...

"తప్పకుండా వస్తుంది.. ఇందులో డవుట్ లేదు... అసలు మూర్ఛ వచ్చిన వాడిలా యాక్టు చెయ్యడం ఎంత కష్టం? ఐనాసరే అదరగొట్టేశాడు.. హాలంతా చప్పట్లు ఏమయినా ఈ సినిమా యింకో సారి చూడాలి" అన్నాడు రామకృష్ణ

"వెళ్ళేటప్పుడు మాకూడా చెప్పరోయ్ మేంకూడా వస్తాము" అన్నాడు శశిధర్.

# తేడా

అప్పటికి ముగ్గురూ శంకర మఠం దగ్గరకు వచ్చారు సాయంత్రం కావడంవల్ల రోడ్లు బాగా సందడిగా వున్నాయి. రోడ్డు పక్కనే నిల్చుని చాలా మంది మాట్లాడుకుంటున్నారు.

"ఇక మనం విడిపోదాం" అన్నాడు రామకృష్ణ.

"సరే" అన్నాడు రమాకాంత్.

వాళ్ళు ఇంకా విడిపోలేదు. ఉన్నట్టుండి వాళ్ళకు కొంచెం దూరంలో నిల్చున్న ఓ మనిషి దబ్బున కిందపడిపోయాడు. అందరూ అతని దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్లారు.

అతన్ని లేవదీయ బోయారు. కానిఅతను లేవలేదు. గిలగిల కొట్టుకుంటున్నాడు... చేతులూ, కాళ్ళూ వణుకుతున్నాయి. భయంకరంగా అరుస్తున్నాడు.

"మూర్ఛ వచ్చినట్టుంది" ఎవరో అన్నారు జనంలోనించి...

"ఎవడో బిచ్చగాడిలా వున్నాడు" రమాకాంత్ అన్నాడు.

"నీళ్ళు తెచ్చి పోస్తే బావుండు" ఇంకెవరో అన్నారు...

"నీళ్ళ-దురుసార్ వీడికి దండగ ... నిజంగా మూర్ఛవస్తేగ ...లంతానటన... దొంగవెధవ ... వాడిని లేవదీసి నా బుర్ర కొట్టండి. అప్పుడు తెలుస్తుంది ఈ మూర్ఛలగోల ఏదో" విసుగ్గా అన్నాడు శశిధర్.

"నటనగాదు సార్ నిజంగా మూర్ఛలా వుంది" ఎవరో అన్నారు.

"మీకు తెలీదండీ వీడి సంగతి .. ఇవన్నీ వేషాలు, ఓ మూడు రోజుల క్రితం వీడు కోఠీ సెంటర్లో ఉన్నట్టుండి కిందపడిపోయాడు ఇట్లాగే అందరూ చేరారు. వాడి స్థితికి జాలిపడి తలా ఓ పైసా దానం చేసివెళ్ళారు. వాళ్ళు వెళ్ళగానే ఒకతను వీడి దగ్గరకు వచ్చాడు. "ఎం. కలెక్షనొచ్చిందిరా" అని అడిగాడు. "పెద్ద కలెక్షన్ లేదు... టేషన్ కాడయితే బావుంటుం" అన్నాడు వీడు. ఇద్దరూ కలిసి వెళ్ళిపోయారు" చెప్పాడు శశిధర్.

అందరూ నిజమా అన్నట్టు ఆ బిచ్చగాడివైపు చూశారు.

ఓ నిమిషం అక్కడే వుండి "రండిరా పోదాం" అని పిల్చాడు రమాకాంత్.

ముగ్గురూ అక్కడినించి ఇళ్ళకు కదిలారు.

మూర్ఛలవాడు పెద్దగా అరుస్తున్నాడు. —వాళ్ళు పట్టించుకోలేదు.

ఓ మూర్ఛ వాడిగా సినీ హీరో ఓ యాభైనాలుగు టేకులతో ఉన్నట్టుండి కిందపడినట్టు నటిస్తే మురిసిపోతాడు మనిషి. కేవలం ఆ సీనుకే ఎంత డబ్బు ఇచ్చినా దండగ లేదనుకుంటాడు. కాని అదే మూర్ఛల వాడిలా పొట్టకూటి కోసం ఓ బిచ్చగాడు ఉన్నచోటునే చాలా సహజంగా పడిపోతే అతని కష్టం గమనించి కూడా పైసా ధర్మం చెయ్యడు మనిషి...

ఓ సినిమా నటుడూ, ఓ బిచ్చగాడూ ఒకే ఉద్దేశంతో నటిస్తూ జీవిస్తున్నారు... కాని-వారిద్దరి జీవితాల మధ్య తేడా — అంతులేనిది.


నవంబరులో సంభవించిన భీకర తుఫానుపై ప్రఖ్యాత కవుల కవితలతో వెలువడిన

"ఉప్పెన" కవితా సంకలనం

చదివారా! వెల : రూ. 5/-

ప్రచురణకు :

వంశీ ఆర్ట్స్ పబ్లికేషన్స్,

1-8-702/31, నల్లకుంట,

హైదరాబాద్-500044.



నెలకు రు. 1000 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలక్ట్రిక్ గైడు రు. 10, వివాహ జీవితం 100 బొమ్మలతో రు.6, ట్రాన్సిస్టరు రేడియోగైడు రు. 5, టైలరింగు మరియు కట్టింగు రు. 6, మెడికల్ సెక్సుగైడు88బొమ్మలతో రు.8, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 12 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ఒక్కొక్కటి పోస్టేజి రు. 1-50.

**GUPTA BOOK CENTRE**
Aligarh-25.





## క్యాన్సరు విముక్తి

ఈమె నా భార్య పేరు, భారతమ్మ. వయస్సు 30సం. సంతానం నలుగురు ఆడపిల్లలు. ప్రారంభదశలో కడుపులో విపరీతమైన నొప్పితో విరోచనాలు, వాంతులు ప్రారంభమయ్యాయి. లేడీ డాక్టరుకు చూపించగా శస్త్రచికిత్స చేసింది. కడుపులో కంతులు కనపడ్డాయి. అది **T.B.** గా నిర్ణయించి చికిత్స జరిపారు. రాను రాను గడ్డ పెద్దగా తయారై కొబ్బరికాయంతగా పెరుగుతూవచ్చినది. క్యాన్సరు నిపుణులకి చూపించగా పరీక్షించి **Abdominal Sarcoma** అని నిర్ణయం అయింది. గడ్డ చాలా పెరిగిపోయినందుకు ఆపరేషన్ చేయలేమని కరెంటు ట్రీట్‌మెంటు ఇచ్చారు. అయినా లాభం లేకపోయింది. ఆశ వదులుకొన్నాను. తుదకు చిక్కడపల్లిలో ఉన్న ఆయుర్వేద నిపుణ డాక్టరు యం. బాబూరావుగారిని సంప్రదించి ఆయుర్వేద మందులు తీసుకోవడం జరిగినది. నాలుగు వారాలలోనే బెంకాయంత ఉన్న గడ్డ 75% కరిగిపోయింది. ఈవిధంగా పది వారాలు మందు వాడగా కడుపులోవున్న గడ్డ పూర్తిగా తగ్గిపోయినది. నా భార్యను పరీక్ష నిమిత్తం ఇతర డాక్టర్స్‌కి చూపించగా క్యాన్సరు లేనట్టు తెలిసినది. ఈ సంతోష వార్త పత్రికలలో స్టేట్‌మెంటు యిస్తున్నాను. ఆయుర్వేద పద్ధతిలో ఇలాంటి భయంకరమైన రోగాలు తగ్గుతాయని నేను హామీ యిస్తున్నాను.

ఇట్లు,

**గూడెపు చంద్రయ్య**, టీచర్,

ఇంటి నెంబరు. 3—86, బుద్‌వెల్, రాజేంద్రనగర్, హైదరాబాద్.

డాక్టరుగారి అడ్రసు : **డా॥ యం. బాబూరావు,**

1—1—271/3, చిక్కడపల్లి,

ది. ప్రూడెన్షియల్ కో ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకుఎదుటి సందులో, హైదరాబాద్.

సంప్రదించు రోజులు : ప్రతి గురువారము మరియు శుక్రవారము.